# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 13-12-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **జరీబు భూముల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ పేర్కొన్నారు.**

2. **విశాఖ ఉత్సవ్ ను జనవరి 23వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.**

3. **రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థకు తిరుపతిలో 28.37 ఎకరాల భూమిని కేటాయించడంపై శాప్ ఛైర్మన్ రవి నాయుడు హర్షం వ్యక్తం చేశారు.**

4. **ఆకాంక్షిత జిల్లాల జాబితాలో దేశంలోనే వైఎస్సార్ కడప జిల్లా మొదటి స్థానంలో నిలిచింది.**

5. **భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆధారం అయిన నిలుస్తున్న పార్లమెంట్ పై ఉగ్రవాదుల దాడి జరిగి ఈరోజుతో 24 ఏళ్లు పూర్తయింది.**

==========================

జరీబు భూముల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ అన్నారు. అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ సీఆర్డీఏ కార్యాలయంలో త్రిసభ్య కమిటీ సమావేశం ఈరోజు జరిగింది. అనంతరం మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. లంక భూముల సమస్య పరిష్కారమైందని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ తెలుపుతూ..

వాయిస్.. 27 సెకన్లు

-------------------------

విశాఖ ఉత్సవ్ ను జనవరి 23వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. విశాఖపట్నంలో ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో విశాఖ ఉత్సవ్ పోస్టర్ ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర పర్యాటక రంగంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించిందని తెలిపారు. ఈ క్రమంలో విశాఖపట్టణాన్ని అంతర్జాతీయ టూరిజానికి కేంద్రంగా తీర్చిదిద్దాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.

-------------------------

తిరుపతిలోని దామినేడు వద్ద 28.37 ఎకరాలు భూమిని ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థకు కేటాయించడంపై శాప్ ఛైర్మన్ రవి నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈరోజు ఆయన ఈ స్థలాన్ని పరిశీలించి పాత్రికేయులతో మాట్లాడారు. తిరుపతిలో క్రీడాభివృద్ధికి భూమిని కేటాయించాలని గతంలో ముఖ్యమంత్రి దృష్టి తీసుకెళ్లినట్లు శాప్ ఛైర్మన్ రవినాయుడు చెబుతూ..

వాయిస్.. 27 సెకన్లు

-----------------------------

భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆధారం అయిన పార్లమెంట్ పై ఉగ్రవాదుల దాడి జరిగి ఈరోజుతో 24 ఏళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు పలువురు కేంద్రమంత్రులు, పార్లమెంటు సభ్యులు అమరులైన పోలీసు జవాన్లకు నివాళులర్పించారు.

ఈ దాడిని ప్రతిఘటించే క్రమంలో అమరులైన పోలీసులను దేశం స్మరించుకుంటుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా నివాళులర్పించారు. వారి అత్యున్నత త్యాగానికి భారతదేశం ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటుందని పేర్కొన్నారు.

-----------------------------

విజయవాడ ఇంద్రకీలాద్రిపై మూడో రోజు భవాని దీక్ష విరమణలు కొనసాగుతున్నాయి. ఈరోజు తెల్లవారుజాము నుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. ఏఐ, డ్రోన్లు, సీసీ కెమెరాల ద్వారా ఆలయ పరిసరాలను పర్యవేక్షిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

-----------------------------

ఆకాంక్షిత జిల్లాల జాబితాలో దేశంలోనే వైఎస్సార్ కడప జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. ఢిల్లీలో నిన్న జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ కు నీతి అయోగ్ అధికారులు అవార్డు అందజేశారు. ఆరోగ్యం, పోషకాహారం, విద్య, వ్యవసాయం, జల వనరులు, ఆర్థిక సమ్మేళనం, నైపుణ్యాభివృద్ధి వంటి ఐదు ప్రధాన రంగాలలో పనితీరు ఆధారంగా ఈ అవార్డు అందించినట్లు నీతి అయోగ్ అధికారులు తెలిపారు.

-----------------------------

విజయవాడలో ఈ నెల 15వ తేదీన 'జాతీయ ఆరోగ్య రంగం–కృత్రిమ మేధ వినియోగ విధానం రూపకల్పన–సంబంధిత విభాగాల భాగస్వామ్యం' సదస్సు ఉన్నత స్థాయిలో జరుగనుందని వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ తో పాటు 7 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల భాగస్వామ్యంతో ఈ సదస్సు నిర్వహణ ఏర్పాట్ల కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ 10 ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఆరోగ్య రంగంలో కృతిమ మేధ ఎలా ఉండాలన్న దానిపై ఈ సదస్సు ద్వారా కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయనున్నట్లు వెల్లడించారు.

-----------------------------

ధైర్యం, పట్టుదల విజయ దిశగా నడిపించాయని విజయవాడకు చెందిన పవర్ లిఫ్టర్ బొల్లినేని చంద్రిక చెప్పారు. ఈ నెల 6వ తేదీ నుంచి 11వ తేదీ వరకు టర్కీ దేశం ఇస్తాంబుల్‌లో జరిగిన ఆసియా ఓపెన్

ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బొల్లినేని చంద్రిక సీనియర్ విభాగంలో 84 కేజీల విభాగంలో ఓవరాల్ కాంస్య పతకం సాధించారు. గత రాత్రి విజయవాడ విమానాశ్రయానికి చేరుకున్న ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ..

వాయిస్.. 25 సెకన్లు

----------------------------

ప్రపంచ తెలుగు చిత్రకారుల సమాఖ్య –TWAAS ఆధ్వర్యంలో '4వ చిత్రకళా సంత' రేపు విజయవాడలో జరుగుతుందని TWAAS ముఖ్య కార్యదర్శి బాలయోగి ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడలోని టిటిడి కల్యాణ మండపం రోడ్డులో ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు జరగనుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 'ఇంటింటి ఒక పెయింటింగ్' అనే ఇతి వృత్తంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని బాలయోగి చెప్పారు. సామాన్యులకు చిత్రాలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో 200 మందికి పైగా కళాకారులు చిత్రించిన వేల పెయింటింగ్‌లు ప్రదర్శించనున్నామని తెలిపారు. చిత్రాల ద్వారా తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేసేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

----------------------------

అమరావతి రాజధాని ప్రాంతంలో భూ సమీకరణ చేయని భూముల్లో 921 ప్లాట్లు రైతులకు వచ్చాయని పురపాలక పట్టణాభివృద్ధి శాఖమంత్రి పి. నారాయణ తెలిపారు. అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ సీఆర్డీఏ కార్యాలయంలో త్రిసభ్య కమిటీ సమావేశం ఈరోజు జరిగింది. అనంతరం మంత్రి నారాయణ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ..

వాయిస్ ..30 సెకన్లు

----------------------------

చేనేత, హస్త కళాకారుల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో జాతీయ హస్త కళాకారుల వారోత్సవాల కార్యక్రమంలో ఈరోజు ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాకారులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రి పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రుణాలతో చేనేత, హస్తకళాకారులు ఆర్థిక పరిపుష్టిని సాధిస్తున్నారని చెప్పారు.

======================